Reg. No. 1118. విడిపత్రిక 1 అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS, Tuesday, 12-10-1943 No. 161

315793

ప్రకటన

మాకు అతీతమగు కారణములచే, నిన్నటిదినమున ఆంధ్రపత్రికను చెన్నపట్టణమున దప్ప, వెలువలి ప్రదేశములకు ముద్రించి పంపుటకు వీలులేకపోయినందులకు చింతిల్లుచున్నాము. మేనేజరు.

మదరాసులో విపరీత వర్షములు

అడయారు కూమునదులకు వరదలు

ప్రజా సదుపాయములకు తాత్కాలిక యిబ్బంది

మదరాసు, అక్టోబరు 11:—

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మదరాసు ఎగరమునందును, చుట్టుపట్లను యిటీవల చాల పెద్ద వానలు వచ్చినవి. కొన్ని చోట్లందు, చెరువులందు నీరు గనెందున అడయారునది కూమునదిపొంగి ప్రవహించి, ముఖ్యంగా పేదవారి గుడిసెలకు ఇండ్లకు నష్టం కలిగింది. నీటిమట్టం చాల ఎత్తుగనున్నందున వరదనీరు పోవుటకున్న తలుపులుతెరచి వరద త్వరగా తగ్గించుటకు వీలులేకపోయింది. ప్రజా సౌకర్యముల కొరకున్న సౌకర్యములు తాత్కాలికంగా నిలిచిపోయినందున - ప్రజలకు యిబ్బంది కలిగింది. నష్టం కలిగినవారికి సహాయంచేయుట ప్రారంభించిరి. కలక్టరులకు సహాయపనులకై ద్రవ్యమొసంగబడెను. ప్రజల సదుపాయములకై యున్న సర్వీసులు వెంటనే తిరిగి ప్రారంభించుటకు ప్రయత్నం చేయబడెను. వానలు నిలచి వాతావరణం బాగున్నందున నగరంలో యిబ్బంది తొలగి మామూలుస్థితి అపుడేయేర్పడుచున్నది.

పరశువాకంలో ఇల్లు కూలిపోయెను

తొమ్మిదిమంది మరణం

మదరాసు, అక్టోబరు 11:—

పురుసువాక్కం సుందరంపిళ్ల వీధిలో నిన్నరాత్రి సుమారు 10 గంటలపుడు ఒక యిల్లు కూలి 9 మంది మరణించిరి. 4 గురికి గాయములు కలిగెను.

ఈ యింటినుండి శ్రీ ఏ. భక్తవత్సలనాయుడు (52), కుశోదమ్మ (32), మహాలక్ష్మి (9), వెంకటరంగం (29), అను వారిని ఏ. ఆర్. పి. వారు రక్షించిరి. గాయాల చికిత్సకై వారు రాత్రి 1 గంటకు జనరలు ఆసుపత్రిలో చేర్చబడిరి.

పడిపోయినయిల్లు మంటిలోనుండి అయిదు గురు స్త్రీలు, యిద్దరుపురుషులు, ఒక బాలుడు, ఒకబాలిక శవాలు ఏ. ఆర్. పి. వారు బయటికి తీసి జనరలు ఆసుపత్రికి శవపరీక్షా స్థలమునకు చేర్చిరి.

వరదలవల్ల 14 గురి మరణం

చెన్నపురి, అక్టోబరు 12:—

మద్రాసులోవచ్చిన వరదలవల్ల పరశువాకం, సుందరంపిళ్ల వీధినుంచి 10 శవాలు, కిల్పాకు సోలయమ్మ కోవెల వీధినుంచి 2 శవాలు, వ్యాసర్పాడినుండి 2 స్త్రీల శవాలు తేనాంపేటనుంచి 1 పురుషుని శవము శవపరీక్షకై జనరల్ ఆసుపత్రికి గొనిరాబడినవి.

జనరలు ఆసుపత్రికి లేబడ్డ మొత్తం శవాలు 18.

పూండి రిజర్వాయరుకు గండ్లు

ప్రభుత్వ ప్రకటన

చెన్నపురి, అక్టోబరు 12:—

మద్రాసుప్రభుత్వమువారి రిజిందా ప్రకటన గానించుచున్నారు:—పూండి రిజర్వాయరుడాముకు గండ్లు పడినవనియు, పూర్తిగ కొట్టుకొనిపోయినదనియు ప్రబలమయిన నీలివార్తలు వ్యాపించియున్నవి. ఇవి పూర్తిగ అసత్యకల్పితములు. రెవ్యులేటరుకు ఎట్టి నష్టమును జరుగలేదు.

రిజర్వాయరుగట్టు వాయవ ఫర్లాంగులలో రెండుచోట్ల గండ్లుపడినవి, ఒక గండ్ని పూడ్చివేసినారు. మరియొకగండి స్వల్పమైనది. దానినుండి సెకండుకు 200 ఘన అడుగుల జలము మాత్రము ప్రవహించుచున్నది. ప్రకటన వెలువడు సమయమునకు అది మరమ్మతు చేయబడియుండును.

మద్రాసు ఆఫీసు : 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

నాయకులను విడుదల చేయవలెను

జాతీయప్రభుత్వ మేర్పరుప వలసిన అవశ్యకత

శ్రీ పి. ఆర్. దాసుగారి ప్రకటన

నూంఘీరు, అక్టోబరు 10:—

బెంగాల్ అసోసియేషను పంచమవార్షికసభలలో నధ్యక్షోపన్యాస మొసంగుచు శ్రీ పి. ఆర్. దాసుగారిట్లు చెప్పిరి:—

మన సరిహద్దుల కావల పొంచియున్న విదేశీయశత్రువు, దేశములో ఆహారకొరత, పరస్పర కలహములు, ప్రతిస్పర్ధలు, దురాశ, అక్రమ ప్రవర్తనము పారవంతమై, సంపదతో తులతూగుచున్న రాష్ట్రము నకు దుర్భర దుస్థితిని తెచ్చిపెట్టినవి. ప్రపంచమంతటిని ఆవరించిన నూతన జన్మవేదనను బెంగాలు చవిజూచుచున్నది బెంగాలులో అన్నములేక కష్టపడుచున్నవారికి సర్వవిధముల సహాయము చేయవలసియున్నది. ఇందుకై ప్రతి పట్టణములోను ద్రవ్యము సమకూర్చు చేయవలెను. బీదలకు అన్నమిడుటకై యిప్పటి కంటె యెక్కువ ద్రవ్య మొసంగవలెను. ప్రతి యింటినుండి ప్రాతబట్టలను వసూలుచేసి బీదల కివ్వవలెను. అనాథ బాల బాలికలకు శరణాలయము లేర్పరపవలెను.

బర్మానుండి జపానువారిని తరిమివేయుటకు బెంగాలు సైనికకేంద్రముగా నున్నది. బెంగాలు నిశ్చలముగా నిలిచి యిందుకు అన్నివిధముల సహాయము చేయగల స్థితిలో నుండవలెను. ఈ కాలము నాటి 'పూర్తి' యుద్ధములో అన్నము లేక మల మల మాడుచున్న ప్రజ లేమి సహాయము చేయగలరు? ఎండకు యెండి వానకు తడిసి, రాత్రింబవళ్లు కష్టపడి దేశమునకు ఆహారము సమకూర్చువారు తిను ఆలు బిడ్డలతో పీధులలో మరణావస్థయం దున్నారు. ధాన్యాదికము పండించు బీదరయితు జమీందార్లు ఖర్చుమాత్రమేగాక ప్రభుత్వాధికారుల గొప్పతీతములను పింఛనులను గూడ భరింపవలసియున్నది. యజమానులు తమ క్రింద పనిచేయువారికి చవకగా ఆహార పదార్థములు సరఫరా చేయుచుండుటచే ఫ్యాక్టరీలు, గనులయందలిపనివారు మరణించుటలేదు. ధనస్వాములకు లాభములు రావలసినచో పనివారిజీవనము జరుగుట కేర్పాటు చేయవలెను. ఈ కారణముచే యజమానులు తమక్రింద పనిచేయువారికి అన్నము పెట్టుచున్నారు. కేవలము స్వలాభాపేక్షచే వారిట్లు చేయుచున్నారు గాని ధర్మబుద్ధితో కాదు.

దేశమునందలి ధనస్వాములకును రయితులు కార్మికులు మున్నగు వారికిని యెట్టి సంబంధము లేదు. ధనికుల వాఙ్మయము, విజ్ఞానము వేరు. బీదల వాఙ్మయము, విజ్ఞానము వేరు. ఈ కారణముచేతనే ధనస్వాములచే స్థాపింపబడిన కాంగ్రెసుకు కార్మికులలోను కర్షకులలోను పలుకుబడి లేకున్నది. ఈనాటి కాంగ్రెసు ధనస్వాముల ఆధీనమునం దున్నది. జనసామాన్యాభిప్రాయము నది ప్రకటింపదు.

నూతన సాంఘిక వ్యవస్థ అవసరము

ఈ నాటి నాగరికత పోటీపై నాధారపడియున్నది. తరగతివిభేదములపై నాధారపడియున్నది. ఇది నేటి సాంఘికవ్యవస్థకు కీడుపురుపు. నాగరికత పరస్పర సహకారముపై నాధారపడక, పోటీపై నాధారపడియుండునంతకాలము ధనస్వాములు కోటానుకోట్ల కార్మికులను కర్షకులను స్వార్థమునకై ఉపయోగించు కొనుచునే యుందురు. పాత సాంఘికవ్యవస్థను రూపుమాపి శాస్త్రీయ పద్ధతులపై నూతనవ్యవస్థను నిర్మింపవలెను.

బెంగాలుస్థితికి ప్రభుత్వ బాధ్యత

బర్మాబియ్యము రాకపోవుటచేత బెంగాలులో ధాన్యపుకొరత యేర్పడెనని ప్రభుత్వ చేతనము పొందిన ప్రచారకులు ప్రకటించుచున్నారు. కాని, యుద్ధకాలమున పూర్తిగా జర్మనుల వశమైనప్పటికి సోవియటుకు గోధుమల కొరత యేర్పడియుండలేదు. దేశములో అక్కరకున్న లగువారు 100 కి 7 వంతులుమాత్రమే యుండ ఎక్కువ ఆహార పదార్థములను పండింపవలె నని నగరవాసులను కోరు ప్రకటనలను పత్రికలలో ప్రచురించి, తాము తమ విధ్యుక్తమును నిర్వర్తించితిమని ప్రభుత్వమువారు సంతృప్తి జెందుచున్నారు.

నాయకులను విడుదల చేయవలెను

వర్తకులు విశేష లాభములు పొందకుండ చేయుటకును, ధాన్యము న్యాయముగా, పంపిణీ యగునట్లు చూచుటకును ప్రజ లందరు కలిసి పనిచేయవలసియున్నది. ఈ పని సాధ్య మగుటకుగాను కాంగ్రెసు నాయకులను విడుదలచేయవలెను. కాంగ్రెసువారును లీగువారును ఒడంబడికకు రావలెను. జాతీయప్రభుత్వము నేర్పరుపవలెను.

మద్రాసుపై బాంబులు

జననష్టం స్వల్పం

చెన్నపురి, అక్టోబరు 12:—

మద్రాసు ప్రభుత్వ ప్రకటన:—

మద్రాసులో నిన్న రాత్రి స్వల్ప కాలం శత్రు విమానదాడి హెచ్చరిక జరిగెను. మద్రాసుపై శత్రువిమానములు బాంబులు వేసినది. చనిపోయినవారి సంఖ్య, దెబ్బలు తగిలినవారి సంఖ్య చాలా స్వల్పము. నష్టమేమియు జరుగలేదు.

హైకోర్టు విరామం

మదరాసు, అక్టోబరు 12:—

మదరాసు హైకోర్టులో న్యాయమూర్తులు నేడు మధ్యాహ్నము 12 గంటల 30 నిముషములకు నేటికి విచారణలను నిలిపివేసి లేచివెళ్లిరి.

బర్మా సరిహద్దులలో మళ్లీ సంఘర్షణ

శత్రు గస్తీదళములు తిరుగగొట్టబడెను

న్యూఢిల్లీ, అక్టోబరు 11:—

బర్మా-ఇండియా సరిహద్దులలో వర్షములు ముగియుటతో ఉభయపక్షముల గస్తీదళములును చురుకుగా పనిచేయుచున్నవని ఇండియాయందలి సంయుక్త మిత్రసైనిక కార్యాలయమువారు ప్రకటించిరి.

ఉభయపక్షములనుగూడ ఎదుటిపక్షపు బలాబలముల పట్టిమాచి సంగతిసందర్భముల గ్రహించుటకుగాను సరిహద్దు పొడుగునను ఎదుటిపక్షపు అగ్రభాగమునందలి రక్షణ పంక్తుల భేదించుకొని లోనికి ప్రవేశించు కెత్నించుచున్నవి. అరకాన్ రంగములో చిన్ పర్వతప్రాంతములలో జపానీయులు విందుకుగాను, బలమగు దళముల ముందుకు పంపుచున్నారు. సామాన్యముగ నిట్టి కార్యముల కింతబలము నుపయోగించుట అరుదు. దానినిబట్టి శత్రులు భయపడుచున్నారని యూహింపవలసి యున్నది. మనసేనలు చాలా ప్రదేశములలో నీదళముల జయప్రదముగనెదిర్చి తిరుగగొట్టెను.

అక్టోబరు 6-8 తేదీలలో ఒక బ్రిటిషు దళము మాంగ్లావద్ద పొంచికాచియుండి శత్రులపైబడి చాలా నష్టము గల్గించెను. శత్రుసైనికులు హతులైరి. మిత్రసేన కెక్కువ నష్టము గలుగలేదు.

నిన్నటిదినం పట్టపగలు మన "డైవ్ బాంబర్లు" చిన్ పర్వతములోని శత్రుస్థావరములపై అగ్నివర్షము కురిపించెను.

వరౌంటు బేటన్ మిత్రనాయకులతో మంత్రాంగము

న్యూఢిల్లీ, అక్టోబరు 11:—

అడ్మిరల్ లార్డులూయీ మౌంట్ బేటన్ గారింకను ఇచట భారత ప్రధాన సేనాని అకిన్ లేక్ గారితోడను, మిత్ర సైనికాధికారులతోడను సంప్రదింపులు సాగించుచున్నారు.

వేక్ దీవిపై విమానదాడి

61 శత్రువిమానాలు ధ్వంసం

లండను, అక్టోబరు 11:—

గతవారమున మిత్రవిమానాల దాడుల మూలమున వేక్ దీవిలో జపానువారి రక్షణలకు గొప్ప దెబ్బ తగిలెను. మంగళవారం నాడు అనేక మిత్రవిమానాలు ఆ దీవిని ముట్టడించెను. జపాను పోరాటవిమానాలు విశేషముగా ప్రతిఘటించెను. తరువాత మన తిబర్లేటరు విమానాలు సహాయానికి వెళ్లెను. విమానాశ్రయాలు, ఫ్యాక్టరీలు కర్మాగారాలపు బాంబుదెబ్బలు తగిలెను. విమానదాడులు మళ్లీ మరునటిరోజు కూడా జరిగెను.

గతవారం అమెరికను విమానాలు వేక్ దీవిపై జరిపిన దాడిలో 320 టన్నుల పెద్ద ప్రేలుడు బాంబులు శత్రువిమానాశ్రయాలు, బారకాసులు, యుద్ధసామగ్రి కొఠీలమీద వేయబడెను. పెట్రోలు యుండిన ఒక చిన్న శత్రునావ మరొకనావ ముంచబడెను. కనీసం 61 జపాను విమానాలు భూమిమీదను ఆకాశంలోను ధ్వంసమయ్యెను. 15 అమెరికను విమానాలు తిరిగి రాలేదు. విమానవాహక నౌకలలోని విమానాలు యీ దాడులు జరిపెను.

ట్రిపిట్టు యుద్ధనావకు టార్పిడో దెబ్బ

జర్మను యుద్ధనావలతో యుద్ధం

మూడు బ్రిటిషు జలాంతర్గాములు నష్టమైనవి

లండను, అక్టోబరు 11:—

జర్మను యుద్ధనావ ట్రిపిట్జు అను నది ఒకచిన్న బ్రిటిషు జలాంతర్గామిచే టార్పిడో చేయబడెను.

అడ్మిరాల్టీ ప్రకటన యిట్లు దెలుపుచున్నది. సెప్టెంబరు 22 వ తేదీని బ్రిటిషు జలాంతర్గాములు ఉత్తర నార్వేలో ఒక రేవులో జర్మను నావలపై దెబ్బతీసి నీటిలోనుండా జర్మను యుద్ధనావలకు నష్టం కలిగించెను. బ్రిటిషు జలాంతర్గాములు తెగించి అతిసాహసముతో ఈ కార్యము సాధించెను. తమ యుద్ధనావలకు యీ చర్య మూలమున ఎట్టి నష్టము కలుగలేదని జర్మనులు తెలియజేసినప్పటికిని శత్రు యుద్ధనావలకు నష్టం కలిగెననియే మిత్ర సైమానికులు తీసిన ఛాయాపటముల వల్ల తెలిసినది. జర్మను యుద్ధనావకు కడు సమీపముగ నుంటూ తొమ్మిది పెద్ద ప్రేలుడు శబ్దములు విన్నట్లు బ్రిటిషు జలాంతర్గాముల నావికులు తెలిపిరి. ఈ యుద్ధములో పాల్గొన్న బ్రిటిషు జలాంతర్గాములలో మూడు తిరిగి రాలేదు. అవి నష్టమైనట్లే యెంచవలెను. వాటి నావికులు కొందరు బహుశా జర్మనుల చేతులలో చిక్కియుండవచ్చును.

రష్యనులు గోమెల్‌ను భేదించి ప్రవేశించిరి

డినీపరురంగంలో తీవ్ర పోరాటములు

నాజీ తిరుగుదాడులు ప్రతిఘటింపబడెను

లండను, అక్టోబరు 11:—

రష్యను సేనలు గోమెల్ పరిసర ప్రాంతములను ప్రవేశించిరి.

జర్మనుల వశమునన్నున్న డినీపరు ప్రవేశమునకై రాత్రిపగలు అతి జోరుగా సాగుచున్నది. సోవియటురక్షణలలో చీలికలు కలుగజేయుటకు జర్మనులు అతి తీవ్రముగా తిరుగుదాడులు సాగించుచున్నారు. యుద్ధాలు కడుభీషణముగా నుండెను. నదికి ఆనుకొనియుండే ఉన్నతస్థానాలనుండి శత్రువును తరిమివేయుటకు సోవియటు సేనలు కడు ఉధృతితో ప్రయత్నిస్తున్నవి. యుక్రేను గోల్లా సేనలు రెడ్ ఆర్మీకి తోడ్పడుచున్నవి. కీవుకు అనతిదూరములో ఒక ప్రదేశమున శత్రువును పలు గ్రామములనుండి సోవియట్లు తరిమివేసిరి. సోవియటు సేనలకు ఎడతెగకుండా సప్లయిలు అందుచున్నవి. సోవియటు విమానాలు అండగానుంటున్నవి. సోవియట్లు పోరాడుచున్న మూడుచోట్ల యుద్ధంలో కనీసం ఒక ప్రాంతములోనైనా సోవియటుసేనలు తమ స్థావరమును బలపరచుకొన్నట్లు మాస్కోనుండి అందిన యిటీవల వార్తలు తెలియచేసెను. ఉభయపక్షములకు విశేషనష్టాలు కలుగుచున్నప్పటికి యుద్ధం భీషణముగా జరుగుచున్నది.

జర్మనులు పదాతిదళములు, టాంకులు ఎక్కువగా యుద్ధములో ఉరికిస్తున్నారు. అయినను రష్యనులు అన్నిరంగాలలో ముందంజవేస్తూనే యున్నవి ఒక రంగంలో శత్రువు 8 మార్లు తిరుగుదాడులు సాగించెను. కాని అన్నియును తిరుగగొట్టబడెను.

విటెబ్స్కు సమీపములోకూడా రష్యనులు జర్మను సేనలతో భీషణముగా పోరాడుచున్నవి. సోవియటుసేన లాపట్టణమునకు 15 మైళ్లదూరమున నున్నవి.

నరేంద్రమండలి సభలో రాజప్రతినిధి ఉపన్యాసము

న్యూఢిల్లీ, అక్టోబరు 11:—

అక్టోబరు 11 తేదీ సోమవారంనాడు రాజప్రతినిధివారు తిరిగివచ్చి ప్రభువు ఢిల్లీయందు నరేంద్రమండలి వార్షికసభలో వీడ్కోలు ఉపన్యాసము గానించును. దాదాపు 70 మంది సంస్థానాధీశ్వరులు ఈ సభకు వస్తారని తెలియుచున్నది.

ఇటలీలో జర్మనులు వెనుకకు తరిమివేయబడిరి

మధ్యరంగంలో శత్రుకేంద్రం రూపుమాపబడెను

లండను, అక్టోబరు 11:—

వాల్టర్నోరంగంనుంచి వచ్చిన వార్తలను బట్టిచూడగా, ఇటలీ పశ్చిమతీరాన్నుండి ఇటలీకి అడ్డంగా 45 మైళ్లవరకు విస్తరించిన యుద్ధరంగంలో అమెరికను పంచమసైన్యం శత్రువులను వెనుకకు త్రోసివేయుచునేయున్నది. వాల్టర్నో నదికి ఉత్తర తీరమున జర్మనుసేనలు మిత్రదాడి నెదుర్కొనుటకు ఆయత్తమగుచున్నవి. మిత్రసేనలు వాల్టర్నో నదీతీరము పొడుగునను విస్తరించి బెనెవెంటోకు ఉత్తరంగా ఉన్న కొండలవరకు వ్యాపించి యున్నది. అచట ఆడ్రియాటిక్కు సముద్రతీరమున బ్రిటిషు అష్టమసైన్యం ఉన్నది. అష్టమ సైన్యం విడిసియున్న ప్రదేశంవరకు అమెరికను పంచమసైన్యం విస్తరించియున్నది. పెరోల్మీకి కొంచెం ఎగువవరకు అష్టమ సైన్యం వ్యాపించియున్నది.

మిత్రసేనలు మధ్యరంగంలోను, ఉత్తరరంగంలోను కొలదిగా ముందుకుపోయినవి. బ్రిటిష్ అష్టమసైన్యం పడమటి దిక్కుగా పోవుచున్నవి

బెనెవెంటో కొండలలో ఒక ముఖ్యమైన ప్రదేశమును మిత్రసేనలు ఆక్రమించెను. బ్రిటిషు దక్షిణాఫ్రికా విమానాలు ఇటలీ యుద్ధరంగంలో విమానదాడులను జరుపుచున్నవి.

గ్రీసులో అమెరికను ఆకాశగుర్గ విమానాలు ఏథెన్సు నగరానికి ఉత్తరంగా ఉన్న విమానాశ్రయంమీద బాంబులు వేసెను.

క్రీటుమీదను రోడ్సుదీవిమీదను బాంబులు వేయబడెను. రెండు మిత్రవిమానాలు కన్పించలేదు.

నేపిల్సు నగరంలో మిత్రసేనలు ప్రవేశించినప్పుడు జర్మనులు ఇంకను విధ్వంసము చేయుచునే యుండిరి. ఇటాలియను ఫిరంగి దళముల బారకీచులలో ఇటీవల కొత్తగా కొన్ని మందుగుండులు ప్రేలెను.

లండను, అక్టోబరు 11:—

రోమునగరంలో ఇటాలియను ప్రజలకున్నూ జర్మను పోలీసులకున్నూ నగరవీధులలో పోరాటములు జరిగెను. 19 మంది ఇటాలియనులను జర్మనులు ఖైదీలుగా పట్టుకొనిరి. 6 గురు మరణదండనకు పాల్పడిరి.

విలాను మిత్రసేనలు ఆక్రమించెను

కొలంబంగారాలో జపానుసేనల ముఖ్యస్థావరం

లండను, అక్టోబరు 11:—

నైరుతి పెసిఫికులోని మిత్రసేనలు మధ్య సాలమనులలో కొలంబంగారా దీవియందు నెమున జపానుసేనల ముఖ్యస్థావరమైన విలాను ఆక్రమించుకొనెను.

కొలంబంగారాదీవిలో క్రమమైన శత్రుప్రతిఘటన ఏమీ లేకుండెనని మాక్ ఆర్థరు ప్రకటన దెలుపుచున్నది. శత్రువు వదిలిపోయిన విశేష యుద్ధసామగ్రి 10 విరిగిపోయిన విమానాలు విలాలో మిత్రసేనలకు దొరకెను.

మధ్య సాలమనుల యుద్ధరంగంలోన్యహరిస్తుండిన జపాను సేనలకు విలా ముఖ్యస్థావరమై యుండెను. న్యూజార్జి యూదీవి మిత్రవశమైన తరువాత శత్రువు అచ్చటయుండుట కష్టమై పోయెను. అందుకని కొన్నాళ్లుగా జపానువారు తమ సేనలు ఉపసంహరించుకొను చుండిరి. వారికి మిత్రవిమానాలు తీవ్రనష్టం కలుగజేయుచుండెను.

కొలంబంగరాకు తూర్పుగా పాంటాఇసబెల్ దీవిని కూడా మిత్రసేనలు ఆక్రమించుకొన్నవనిఅత్యుత్తర్గాల వార్తలు దెలుపుచున్నవి

న్యూగినీలో రామూలోయగుండా ముందుకు వెళ్లుచున్న మిత్రసేనల పురోగమనమును శత్రువు విధ్వంసకార్యములచే ఆలస్యపరుస్తున్నాడు. ఫిన్సహేలెన్‌వద్ద కూడా కొద్ది శత్రుప్రతిఘటనను మిత్రసేనలు జయించి ముందుకు సాగుచున్నది.

మిత్రవిమానాలు జపాను సామ్రాజ్యనావలు ఒకపెద్ద క్రూయిజరుపై దెబ్బతీసెను. ఇతర విమానాలు న్యూబ్రిటను కోస్తావద్ద శత్రుపడవలను బాంబుచేసెను. బెనింబారా దీవిలో బాంబులు వేయుటవల్ల పెద్దమంటలు లేచెను.

జాలరివాని మరణం

మదరాసు, అక్టోబరు 12:—

ఇవాళ ఉదయం చేపలుపట్టుటకు బయలుదేరిన ఒకజాలరి వానిశవం 11 కoll ప్రాంతమున బకింగ్‌హాం కాలువలో కానవచ్చెను.

ఆర్మగం అను 80 సంll వృద్ధుడు పుదుప్పేటలో గోడపడి గాయపడెను.

డిప్యూటీ మేయరు సి. పార్థసారథి నాయకరుగారు సుమారు 700 మంది వరదవల్ల నష్టపడినవి. తలా ½ పడి బియ్యం యిచ్చిరి.

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

సమర్థుడైన వైద్యుని సలహా, ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు - ఈ రెండు సమకూరితే సంపూర్ణమైన క్రొత్తఆరోగ్యం శీఘ్రంగా కలుగకుండా ఎన్నడూ తప్పిపోదు. గొప్పరకం ఆయుర్వేద ఔషధాలు, సాధనఔషధాలయవారి అన్ని బ్రాంచీలలోను, సెల్లింగు ఏజెంట్లవద్దను దొరకును. ఆంధ్రదేశమందలి ప్రతిపట్టణంలో అందుకు అవకాశముగా యిదిగో మరిచి వైద్యసలహా దొరకుచున్నది.

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, (గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) బెంగాలులో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు అందరికి ఉచితంగా వైద్యసలహా యివ్వటానికి ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారు. వారి సంచార కార్యక్రమము యీదిపన తెలుపబడినది.

తేది	పట్టణము.	స్థలము.	వేళ.
			ఉ॥ no. 8 to 11-30 వరకు సా॥ no. 4 to 7 వరకు
14-10-43 to 16-10-43	నర్సాపురం	మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు.	,, ,,
17-10-43 18-10-43	కాకినాడ	మెసర్సు నాల్టు అండ్ కో, కాలేజి స్ట్రీట్.	,, ,,
20-10-43 21-10-43	రామచంద్రాపురం	మెసర్సు లక్ష్మి మెడికల్ స్టోర్సు.	,, ,,
22-10-43 23-10-43	రాజమండ్రి	మెసర్సు డ్రగ్ హౌస్.	,, ,,

ఇట్లాంటి అవకాశం తరచురాదు. దీనిని వినియోగించుకొనండి. జీవితం, ఆరోగ్యంవిషయంలో దిగులుపడకండి. వ్యాధి ఎంత పురాణమైనదైనా గడ్డుదైనా ఫరవాలేదు. కవిరాజ విశ్వాస్‌గారి సలహాపైన సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధాలను వాడిన మీకు తప్పక నయమగును.

సాధనఔషధాలయపు అధ్యక్షులు :

డాక్టరు జోగీశ్ చంద్ర ఘోష్ ఎం.ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢస్కా.

ఆంధ్ర, దక్షిణాంధ్రలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీనివాస మెడికల్ అండ్ CH CO., రేపల్లె (గుంటూరు)

CALCUTTA

వేలం ప్రకటన

నెల్లూరు సబుజడ్జివారి కోర్టులో
O. S. No. 19/43.

వాదులు:—అడపాల సుబ్బారెడ్డి వగైరా.

ప్రతివాదులు:—నాగారెడ్డి బలరామిరెడ్డి వగైరా.

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కొడవలూరు గ్రామములో రైలుస్టేషనుకు తూర్పున వుండు 'శ్రీ జయలక్ష్మి రైస్ మిల్లు'ను అందలి చరాస్తిని, సబ్ కోర్టువారి వలన నియమింపబడిన రిసీవరుగారైన, శ్రీ కోడూరు వేంకటరమణారెడ్డి, బి. ఎ, బి. ఎల్., గారిచలన, క్రింద వుదహరించిన, ఆస్తిని కొడవలూరు రైసు మిల్లు వద్ద 7-11-43 తేదిన, ఉదయం 9 గం॥ మొదలు యీ క్రింది షరతులకు లోబడి యేలము వేయబడును.

యేలము నిబంధనలు

(1) కోర్టువారు యేలము ఖాయపరచు అధికారము (confirmation) నకు లోబడి యేలము జరుపబడును.

(2) షెడ్యూలు దాఖలా ఆస్తియందు వాది ప్రతివాదులకు గల పూర్తిహక్కులను (Right, Title & Interest) యేలము వేయబడును.

(3) రిసీవరుగారికి అవసరమని తోచిన యడల కారణము తెలుపకనే యేలమును నిలుపుటకున్ను, ఆఖరు పాటదారు పేర పాట మంజూరు చేయకుండుటకున్ను, అధికారము గలిగియున్నది.

(4) యేలములో పాల్గొను ప్రతివారు పాటపెట్టుటకు ముందుగా రిసీవరుగారివద్ద వేయి రూపాయలు డిపాజిటుచేసి పాట పెట్టవలెను.

(5) యేలములో ఆఖరు పాటదారుని పేర రిసీవరు పాట ఖాయపరచిన వెంటనే మిగతవారి డిపాజిటు మొత్తమును వాపసు చేయబడును.

(6) యేలములో రిసీవరు ఖాయపరచిన ఆఖరు పాటదారు తాను పాడిన మొత్తములో ¼ వంతు వెంటనే రిసీవరువద్ద చెల్లించి, రసీదు పొందవలెను.

(7) యేలములోజున చెల్లించిన మొత్తముపోను మిగత ¾ మొత్తము యేలము తారీఖు మొదలు 15 రోజులలోగా రిసీవరుగారివద్ద చెల్లించవలెను.

(8) యేలములో ఆఖరు పాటదారు చెల్లించవలసిన ¾ మొత్తము 15 రోజులలోగా చెల్లించక మరల యేలము వేయవలసినట్లు తటస్థించినయెడల అట్టి యేలములో మొదటి యేలముకంటె తక్కువ పాటమీద ఖాయపడినయెడల అట్టి తగ్గిన మొత్తమునకు, మొదటి యేలములో ఆఖరు పాటదారు జవాబుదారుడై యుండును.

(9) యేలమును సబ్ కోర్టువారు ఖాయపరచినవెంటనే పాటదారుని ఖర్చులతో డి, రిసీవరుగారిచల్ల రిజిష్టరు విక్రయపత్రము వ్రాయించుకొని స్వాధీనము పొందవలెను.

ఆస్తి వివరము

1. నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా కొడవలూరు గ్రామములో.

(ఎ) రైలు స్టేషనుకు తూర్పుగావుండు శ్రీ జయలక్ష్మి రైసుమిల్లు సుమారు 1½ యకరా (600 అంకణములు) భూమి, యందులో కట్టబడియుండు రేకులతో కప్పవేయబడిన రైస్ ఫ్యాక్టరీ, దానికి యిరుప్రక్కల, వరాండాకొట్లుతో సహా. పడమటితిట్టు లాదిన ఆఫీసు కొట్టు. దానిమీదయుండు 3 అంకణముల పెంకుటిల్లు, యిసుపపెట్టె మిషను సామానులు పెట్టియుండే రేకులతో కప్పవేయబడిన కొట్టుతో సహా కట్టుబడి 140 అంకణములు.

(బి) కాంపౌండులో వుత్తరపువైపు 15 అంకణములు లాదు, దానిమీద 9 అంకణములు లాదిన మిద్దె, వరాండాతో సహా, దీనికి అనుసరించి యుండు పూరితో కప్పవేయబడిన వంటయిల్లు 6 అంకణములు.

(సి) వుత్తరపు ప్రహారీ గోడమీద కొట్టు 1-కి 150 పుట్లుపట్టు రేకులతో కప్పవేసిన, కొట్లు 4, నాల్గవ కొట్టును అనుసరించి 50 పుట్లుపట్టు వరాండామాదిరి కొట్టు ఒకటి.

(డి) పడమటతట్టు ప్రహారీ గోడమీద 120 పుట్లుపట్టు రేకులకొట్టు 1-కి దానికి యిరుప్రక్కల గోతాములు, సామానులు, పెట్టు రేకులతో కప్పవేయబడిన కొట్లు 2.

(యి) దక్షిణము భడవుర మూలలలో లాదిన వడ్లకొట్టు 4 కి, వరాండాతోసహా 16 అంకణములు, పిటి అన్నింటికి అమర్చియుండు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమరలు పైకప్పు సామానులతో సహా:—

యిందులో అమర్చియుండు

Marshall Sons & Co. Ltd, No. 78836, K. Class 18 Horse power Engine, with M/2373 Horizontal Multitubular Britannia power, with Shellers of మిమ్ములు

LOVE LETTERS

It contains private letters of love, romance thrilling and hair-raising situation, A best book for private study. Price Rs. 1/8 by M. O., Rs. 2/- by V.P.P.

Free, with every order a photo set of most beautiful young girls is sent absolutely free. 11(2-79)

KARTAR SINGH ATISH,
50, Lal Chawk, Lahore.

మెషినరీ వేలం నోటీసు

కర్నూలుజిల్లా కోడుమూరు బస్సు స్టాండు సమీపమున 15-10-43 వ తేదీన వేలము జరుగును:

1. 15 హార్సుపవరుమాడికు క్రష్ఆయిలు చాలు ఇంజను, 2. హాండిల్ అండు పెల్టుస్టార్టింగు1, 3. రూటరు ఆయిలుమిల్సు 3 4. బెల్టు, 5. సాస్టింగు 2½ యించిలు, 6. ప్లవరుమిల్సు, 7. డైమన్ మిషను పంకా, 8. గాలిపంకా, 9. సైజువారి ఫుల్లీలు, 10. డికాన్లుకేటరు-బాల్బేరింగులుగలది, క్రొత్తది, 11. స్టోరు ఫామానులు. వివరములకు:—

కాసుల కృష్ణయ్యచెట్టి,
కోడుమూరు.

భూములవేలము

శ్రీ వుయ్యూరు ఎస్టేటులో చేరిన ఈ దిగువ గ్రామములోని బంజరు భూములు చిన్న లాట్లుక్రింద విడగొట్టించి ఆహార పదార్థముల పంటలు అభివృద్ధి చేయించు వుద్దేశ్యముతో జిరాయితీ హక్కుకు దిగువ తేదీలలో ఏలూరులో, పెద్దవంతెన దిగువనున్న ఎస్టేటు తాణా ఆఫీసులో పబ్లికుగా వేలం నేయించబడును. ఇందుకు సంబంధించిన వివరములు ఈ దిగువ అడ్రస్సుగల వారివలన తెలుసుకొనవలెను.

బలివె విజయరాయి, అల్లిపీడు	ది 26—10—43 సం॥
శింగగూడెం చిన్నంపేట, మడిచెర్ల	ది 22—11—43 సం॥
కానుమోలు, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.	కోటగిరి కొండలరావు, స్పెషల్ ఆఫీసరు వుయ్యూరు ఎస్టేటు.

ప్రకటన

నర్సారావుపేట మునిసిపాలిటి

ఇందుమూలముగా సమస్తమైన వారికి తెలియజేయున దేమనగా 1-4-1944 తేదీ నుండి నర్సారావుపేట మ్యునిసిపల్ సరిహద్దులలో నున్న బిల్డింగులపైననున్నూ, అట్టి బిల్డింగులు నిల్పియుండు నట్టివన్నీ వానికి చెందినట్టి స్థలముల మీదనున్నూ, నర్సారావుపేట మ్యునిసిపల్ మజిస్ట్రేటువారు 1920 సం॥ మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు 78 (3) సెక్షన్ ప్రకారము ఆస్థిపన్నును యీ క్రింది వుదహరించిన పద్ధతుల ప్రకారము విధించుటకు నర్సారావుపేట మ్యునిసిపల్ కవున్సిల్ వారు తీర్మానించియున్నారు. ఇందు విషయమై యెవరికయినను ఆక్షేపణలు వున్నయెడల యీ ప్రకటన ప్రచురింపబడిన తేదీనుండి నెలరోజులలోగా తమ ఆక్షేపణలను దాఖలుచేసినయెడల అట్టి ఆక్షేపణలను మ్యునిసిపల్ కవున్సిల్ వారు విమర్శింతురు.

(A) సాధారణపు పనులకుగాను సంవత్సర ఆదాయముమీద అర్ధసంవత్సరమునకు రూ. 100-0-0 కు రూ. 5-0-0 లు.

(B) వీధులలో ఎలెక్ట్రిక్ లైటింగుకు సంబంధించిన ఖర్చులకు లైటింగుపన్ను సంవత్సర ఆదాయముమీద అర్ధ సంవత్సరమునకు రు. 100/-కు రు 1/8-లు.

(C) ప్రయివేటు యిండ్లలోనుండి రబ్బిషు, పాయిఖానా, జంతువులయొక్క కళేబరములు వగైరా ఎత్తివేయుటకు సంబంధించిన ఖర్చుకు, స్కావెంజింగు పన్ను, సంవత్సర ఆదాయముమీద అర్ధ సంవత్సరమునకు రు 100-0-0 కు. రు 0-8-0 లు.

మునిసిపల్ ఆఫీసు, నర్సారావుపేట. | (సం) పి. కోటిలింగం, కమీషనరు.

All in good working order. అన్నియు సరియైన స్థితిలో పనిచేయుచున్నవి.

II. Iron Safe - యినపపెట్టె.

III. Bicycle - సైకిల్

IV. Tables, Chairs, Benches, Almirahs & Machinery Parts and implements.

షరా:—వలయువారు ఆదివారము తప్ప మిగత రోజులలో ఉదయం 8 గంటలు మొదలు సాయంత్రం 6 గంటల వరకు మిల్లువద్దకువచ్చి చూచుకొనవచ్చును. ఇతర విషయములు రిసీవరుగారివద్ద తెలిసికొనవలెను.

నెల్లూరు, 1-10-43 | కోడూరు వెంకటరమణారెడ్డి, రిసీవరు.

బళ్లారిలో ఆంధ్రసభలకు విపుల సన్నాహాలు

పదకొండు తెలుగుజిల్లాల పేరిట పదకొండుప్రతినిధిక్యాంపులు

వేర్వేరు ఆహ్వానసంఘములకు నిర్వాహకులు

మహాసభలు జరుపుటకై 'విజయనగర' నిర్మాణము

బళ్లారి, అక్టోబరు 11:—

సన్మానసంఘకార్యదర్శి ఎ. సుబ్రహ్మణ్యంగారు క్రింది ప్రకటనను గావించుచున్నారు:—

అక్టోబరు 23, 24, 25 వ తేదీలలో బళ్లారిలో జరగబోవు ఆంధ్రమహాసభ 23 వ సమావేశమునకు ఏర్పాట్లు త్వరిత గతిని పూర్తియగుచున్నవి. సభా సమావేశము సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ తిమ్మప్పశ్రేష్టి గారి సిటీప్రెస్ ఆవరణలో జరుపుటకు ఏర్పాట్లు చేయుచున్నాము. సభా సమావేశమునకు పెద్దపందిరులు, మండపములు, భోజనశాలలు, స్వచ్ఛంద సేవకుల శిబిరములు నిర్మింపబడుచున్నవి. ప్రతినిధుల 11 మకాములు 11 ఆంధ్రజిల్లాల నాయకులపేరులు పెట్టుచున్నాము. సిటీ ప్రెస్‌లోని ఏడు యెకరముల ఆవరణయందునూ ఒక చిన్న మహానగరము సభాధ్యక్షులు సర్ విజయరాగారి పేరిట 'విజయనగరమని పిలువబడును. శ్రీ తిమ్మప్పగారి ప్రత్యక్షఅజ్ఞాయిక్రింద యీ వస్తు ఏర్పాట్లు జరుగుచున్నవి. రాష్ట్రేతరాంధ్రుల ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుచున్నవి. అచ్చటి సరస్సు ప్రాంతమున స్నానఘట్టములు, మనోహరముగ, ఆరోగ్యసూత్రముల ననుసరించి నిర్మించుచున్నాము.

సన్మానసంఘ కార్యవర్గము

ఈ క్రిందిపెద్దలను సన్మానసంఘముగా ఎన్నుకొనడమైనది:—

అధ్యక్షులు:—శ్రీ జి. తిమ్మప్పశ్రేష్టి. ఉపాధ్యక్షులు:- శ్రీ ఆర్. నారాయణరావు, శ్రీ ఎం. దేవేంద్రనాయుడు, శ్రీ ఎ. లింగారెడ్డి, శ్రీ ఎం. మహాదేవరెడ్డి, శ్రీ ఎం. హనుమంతరావునాయుడు, శ్రీ ఎ. గోవిందప్ప చెట్టి శ్రీ టి. కత్తెప్ప, శ్రీ హెచ్. వెంకప్ప చెట్టి, శ్రీ కాకర్లతోట తిమ్మప్ప, శ్రీ ముందులూరు హనుమప్పచౌదరిగారలు. కార్యదర్శులు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, శ్రీ కే. వేణుగోపాలచెట్టిగారలు.

పారిశ్రామిక సభ

ఆర్థిక పారిశ్రామిక ఆహ్వానసంఘ కార్యవర్గము అధ్యక్షులు:—శ్రీ చెరుకూరి భీమప్పచౌదరి ఉపాధ్యక్షులు:-శ్రీ ఎం. రామన్న శ్రీ టి. డి. సత్యనారాయణ, శ్రీ డి. కొంచారెడ్డి, శ్రీ సాంతి సీతారామచెట్టి, ఎస్. వి. చెట్టి, కార్యదర్శులు:—శ్రీ జి. పద్మనాభశ్రేష్టి, శ్రీ వెంకటయ్యచెట్టిగారలు.

సాహిత్యపరిషత్తు

సాహిత్యపరిషత్సన్మాన సంఘాధ్యక్షులు:—శ్రీ భాస్కరాచార్య రామచంద్రశాస్త్రి ఉపాధ్యక్షులు:—శ్రీయుతులు బి. అనంతరామశాస్త్రి, ఏ. మునిరత్నం, కావ్యతీర్థ రావాడ వెంకట్రామశాస్త్రి, కె. సుబ్రహ్మణ్యంచెట్టి, బి. నారాయణప్పచౌదరి, ఎస్. సూర్యనారాయణప్పచౌదరి, యస్. సూర్యనారాయణచెట్టి, గోలకొండ వాగరాజ శ్రేష్టిగార్లు.

కార్యదర్శులు:—శ్రీ విద్వాన్ కె. శంకరయ్య బి. ఏ. యల్. టి, జి. వాసుదేవశాస్త్రిగార్లు.

కళాపరిషత్సభ

కళాపరిషత్తు ఆహ్వానసభలకు అధ్యక్షులు శ్రీ కె. బి. ఆర్. రంగప్పగారు.

ఉపాధ్యక్షులు:— శ్రీ యుతులు బి. శేషగిరిరావు, యం. రంగప్ప, యస్. నారాయణస్వామి, నామమాణిక్యం, సింగంచెట్టి సుబ్బారాయుడుగార్లు.

కార్యదర్శులు:—శ్రీ యం. రంగప్ప, ఏ. వెంకన్నగార్లు.

కోశాధికారి:—శ్రీ పట్టం అశ్వర్థనారాయణశ్రేష్టిగారు.

సమావేశకర్తలు:—శ్రీ ప్రతాపగిరి వెంకటసుబ్బారావుగారు బి. ఏ. బి. యల్. (ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు) శ్రీ యస్. రాజగోపాలచెట్టిగారు (ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యులు)

'సరిహద్దుసమస్య సజీవ సమస్యకాదు'

సన్మాన సంఘాధ్యక్షుని ప్రకటన

బళ్లారి, అక్టోబరు 11:—

23 వ ఆంధ్రమహాసభ సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ జి. తిమ్మప్పగా రీక్రింది ప్రకటనను గావించుచున్నారు:—

బళ్లారిలో జరుగబోయే ఆంధ్రమహాసభను గూర్చి వెలువడిన అర్థరహితమైన అనుమానములను, దుష్ప్రచారమును రూపుమాపుటకు కన్నడసోదరులకు, ఆంధ్రసోదరులకు నేనీ విన్నపమును గావించుచున్నాను. బళ్లారిలో సమావేశమును జరుపుటకును కేల్కార్ పరిష్కారమునకునూ యెట్టి సంబంధమును లేదు. భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సందర్భమున నిర్ణయింపబడు సరిహద్దులకు ఆంతకంటె సంబంధము లేదు. సరిహద్దులప్రశ్న ఇప్పుడు సజీవసమస్యకాదు ఆవిషయమై ఎంతమాత్రము ఇక్కడ చర్చించబోవుటలేదు. భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమే సమావేశ ప్రధాన సంకల్పము. కన్నడ సోదరులకు హృదయములకు ఇది సన్నిహితవిషయమే గదా! అట్టిఎడ ఈ సూత్రమునకు విరుద్ధమగు ఆందోళన కన్నడ సోదరుల అభ్యుదయమునకు నిరోధముగాగలదు. ఈ ప్రాంతమున తరచు క్షామములు వచ్చుటకు గల కారణములనుఇప్పుడు క్షామపరిస్థితులను కన్నులార గాంచుటకునూ ఉత్తరాంధ్రులకు అవకాశమును గలిగించుటకే ఈ సమావేశకర్తల సంకల్పము. అందువల్ల రాయలసీమలోని ఆంధ్రులు, కోస్తాజిల్లాల ఆంధ్రులు తమ ప్రతినిధులను ఇతోధికముగ పంపి సమావేశమును జయప్రదముగ జరుగుటకు తోడ్పడవలెనని విన్నవించుచున్నాను.

కేల్కార్ పరిష్కారం భంగపరిచేందుకు కాదు

శ్రీ. అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రకటన

నందిగామ, అక్టోబరు 9:—

బళ్లారిలో ఆంధ్రమహాసభ జరపటానికి ఏర్పాటులు తెలుపుచున్న ఆటంకాలను గూర్చి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిని మా ప్రత్యేక విలేఖరి దర్శించగా వారిట్లా చెప్పారు:—

కేల్కార్ పరిష్కారమును తిరుగద్రోయుటకుగాను బళ్లారిలో ఆంధ్రమహాసభను జరుపుటలేదు. ఆయన పరిష్కారము ప్రకారము పశ్చిమమున ఆరుజిల్లాలు బళ్లారి పట్నముతోసహా కర్నాటకులకును, మిగిలిన మూడు తాలూకాలు ఆంధ్రులకును ఇచ్చిరి. ఆంధ్రకర్ణాటక కాంగ్రెసు సంఘములు దాని ననుసరించియే వ్యవహరించుచున్నవి. బళ్లారిని కర్నాటకులకు చేర్చుట అన్యాయమని ఆంధ్రులు భావించుచున్నారు ఎప్పటికైనా దానిని సవరించకతప్పదనునమ్మకముతోనున్నారు. అది పరస్పర అంగీకారముపైగాని, సరిహద్దు నిర్ణయసంఘము వారిచేగాని, స్వతంత్ర భారత ప్రభుత్వముచేగాని జరుగవచ్చును. రాయలసీమతమకు దగ్గిర నున్నదగుటచే బళ్లారిలో మామూలుగా సభ చేసుకొనుటకు ఆంధ్రమహాసభవారు నిర్ణయించుకొనిరి. అందువల్ల అనవసర ఆందోళనకు తావివ్వక మన కర్ణాటక సోదరులు సభను జయప్రదముగ జరిపించుటకు తోడ్పడెదరని ఆశించుచున్నాను. బళ్లారి మహాసభలో ఆ విషయము చర్చించుట గౌరవప్రదముగాదనుకొందును. ఆంధ్రులు, కర్నాటకులు ఒకే జాతికి చెందినవారు. సత్వరము వారివారి రాష్ట్రములు సంసిద్ధికొందవలెనని కోరుచున్నారు. శ్రీ మృత్యుంజయశాస్త్రి, శ్రీ లింగారెడ్డిగారలు ఆంధ్రరాష్ట్రమునకు వ్యతిరేకాందోళనను హృదయపూర్వకముగనే చేయుచున్నారని నాకు తెలుసును. వారివలెనే కర్నాటరాష్ట్రమును బళ్లారినందుగల కొందరు కర్నాటకులు కాంక్షించుటలేదని గూడా నాకు తెలియును.

రాయలసీమ ప్రజలు రాష్ట్రమునకు సుముఖులే

వారితో కీచులాడ మనపనికాదు. వారి ఆందోళనను సరకుగొనవలసరము లేదు. వారు రాయలసీమలో ఆంధ్రులయొక్కగాని, బళ్లారిలోనూ తదితర ప్రాంతములందునూ ఉండు కర్నాటకులయొక్కగాని ప్రతినిధులుగారు. రాయలసీమలో అనేకపర్యాయములు పర్యటించితిని. వారి ప్రజల నాయకులఇంగితము నేను ఎరుగుదును, వారందరూ ఆంధ్ర, కర్నాటక రాష్ట్రముల నిర్మాణమునకు సుముఖులే. మద్రాసు శాసనసభలు గూడా దాని నంగీకరించి భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకై తీర్మానించినవి. అందుకు వుండిన ప్రతిఘటనయు చాలా స్వల్పముగనుండెను. అదియు స్థానికము మాత్రమే. నేను దైహికముగ ఆనారోగ్యముచే అచ్చటకు రాలేకపోయినను నామనస్సు అక్కడే ఉండును. పూజ్యులగు దేశభక్తుల సారథ్యముననూ, ఉత్సాహయుత సర్ విజయరాగారి అధ్యక్షతను రాయలసీమ సోదరుల సహకారముననుజయప్రదముగ సభ జరుగగలదని ఆశించుచున్నాను. రాయలసీమ క్షామబాధ నివారణ కచటి వర్షములు నిర్ణయములు అనుకూలముగ నుండగలవనియు, సర్కారు ఆంధ్రులకు రాయలసీమాంధ్రులకు గల సంబంధము మరింత దృఢతరమగుననియు ఆశించుచున్నాను.

(వెనకటి తరువాయి)

'రాయలసీమ మహాసభవారి వైఖరి అభివృద్ధి నిరోధకము'

నంద్యాల పౌరులు ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని బలపరచుట

(మా విలేఖరుల వద్దనుండి)

నంద్యాల, అక్టోబరు 9:—

బళ్లారియందు జరుగనున్న ఆంధ్రమహాసభ సమావేశమునకు వ్యతిరేకముగా గావించుచున్న రాయలసీమ మహాసభవారి ఆందోళన అభివృద్ధి నిరోధకమనియు, స్వలాభములతో గూడియున్నదనియు ఖండించుచు నంద్యాల పురప్రముఖులు ఒకప్రకటన గావించిరి. రాయలసీమ ఆర్థికాభ్యుదయమునకు సత్వర ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము అత్యంతావశ్యక మనియు, సత్వర ఆంధ్రరాష్ట్రసిద్ధిని రాయలసీమవాసులెల్లరును ఒలపర్చి కృషి సల్పవలసినదనియు, రాయలసీమ మహాసభవారి ఆక్రమప్రచారమునకు లోనుగాక బళ్లారియందు జరుగనున్న సమావేశమునకు రాయలసీమ వాసులు విరివిగా హాజరై సభను జయప్రదముగావించవలసినదిగా కోరుచూ, రాయలసీమసభవారి వ్యతిరేకాందోళనను లక్ష్యముచేయవల దని ప్రభుత్వమువారిని హెచ్చరించిరి.

ప. గో. జిల్లా ఎన్నికలు

బళ్లారి ఆంధ్రమహాసభలకు పశ్చిమగోదావరిజిల్లా యందలి వివిధ తాలూకాలనుండి ప్రతినిధుల ఎన్నికలు జరిగెను.

పైసభ శ్రీ చెరుకువాడ వెంకటనరసింహంగారి అధ్యక్షతను జరిగెను. అని జిల్లా కార్యదర్శి ప్రకటించెను.

రాజమహేంద్రవరంలో బెంగాలునిధికి సహాయం

నాటక ప్రదర్శనానికి పోలీసు ఆటంకం

రాజమహేంద్రవరం, అక్టోబరు 8:—

బెంగాలు కరువు నివారణ నిధికిగాను స్థానిక యువజన సంఘమువారు 125 రూపాయలు వసూలుచేసిరి. బెంగాలు క్షామనిధి నిమిత్తము ఒక నాటకమును మూడవ తేదిని ప్రదర్శింప యువజనసంఘమువారు ఏర్పాటు చేసిరి. కలక్టరు అనుమతిలేని దే నాటకమును ప్రదర్శింపకూడదని పోలీసువారు చెప్పిరి.

(స్వ. వి.)

కీ॥ శే॥ నెల్లూరు నాగరాజరావుగారు

ప్రఖ్యాత ఆంధ్రనటుడు

నెల్లూరు, అక్టోబరు 5:—

ప్రఖ్యాత ఆంధ్రనటుడు సినీనటుడు అగు శ్రీ నెల్లూరు నాగరాజరావుగారు అక్టో 10 వ తేదిరాత్రి 8 గంటలకు చనిపోయిరి వారికి వయస్సు 55. యేండ్లు వారి మరణం వల్ల ఆంధ్రనాటక రంగానికి గొప్పనష్టం కలిగెను. వారు ద్రౌపది, హరిశ్చంద్ర చిత్రనళీయము టాకీ శిత్రాలలో నటించారు. అంత్యక్రియలకు అనేకమంది హాజరైరి.

నెల్లూరులో వర్షములు

నెల్లూరు, అక్టోబరు 8:—

వారములోలలనుండి నెల్లూరులో ఎడతెగక వర్షము కురియుచున్నది. 7 తేదిన సుమారు 7 అంగుళముల వర్షము కురిసినది. లీదలగు ప్రజల పాకలలోనికి నీరు వచ్చి, ప్రజలు చాలా అవస్థపడుచున్నారు.

నెల్లూరుజిల్లా హిందూమహాసభ యాజమాన్యమున దశరా మహోత్సవములు శాంతముగా జరిగినది. (స్వ వి.)

ప్రథమ కృష్ణాజిల్లా జాతీయవిద్యార్థి మహాసభ

పామర్రు, అక్టోబరు 8:—

ఈ నెల (అక్టోబరు) 23, 24 తేదీలలో పామర్రులో జరుగును. ఈ కాలములోనే స్పోర్ట్సుకూడ వుండును. అని ఆహ్వాన సంఘంవారు వ్రాస్తున్నారు.

చెఱువు సుబ్రహ్మణ్యంగారి అరెస్టు

గుంటూరు, అక్టోబరు 8:—

నిన్న సాయంకాలము సి. ఐ. డి. పోలీసువారు శ్రీ చెఱువు సుబ్రహ్మణ్యంగారిని అరెస్టుచేశారు. వీరియొద్ద నిషేధకరమయిన పత్రము లున్నవట. వీరిని సబ్ జైలులో యుంచారు.

తిండిలేక ఆత్మహత్య

రాజమహేంద్రవరము, అక్టోబరు 8:—

తిండిలేనికారణమున, నిన్న ఉదయము, పెద్దబజారులో సుమారు 35 సంవత్సరముల వుష్టివాడు రాళ్లపై తల పగలగొట్టుకొని ఆత్మహత్య చేసికొనెను.

నోటీసులు

విశాఖపట్టణం జిల్లా భీమునిపట్టణం తాలూకా భోగాపురంగ్రామం కాపురస్తులు కాకర్ల పూడి జగన్నాథరాజుగారి భార్య లక్ష్మీనరసమ్మగారు, ఆమె మైనరు కుమారుడు సూర్యనారాయణరాజుగారికి గార్డియనుగా తెలియజేయునది ఏమనగా, శ్రీ నాథర్తగారు పితీయమైన మాకుటుంబ ఆస్తులపేని అనవసరమైన ఋణములు చేయుచున్నూ, అన్యాక్రాంతము చేయుచున్నూ జరుపుతున్నారు. కాబట్టి ఇట్టి అక్రమకృత్యములు ఏవిన్నీ మైనరను బైండుచేయవు. ఇందుకు వ్యతిరేకముగా ఋణములుయిచ్చుటకుగాని, ఆస్థులు తనఖా పుచ్చుకోవడముగాని చేసేయెడల అది కేవలం వారి జవాబుదారీయై యుండుంది

మైనరు కాకర్లపూడి సూర్యనారాయణరాజు తల్లి గార్డియను, కాకర్ల పూడి లక్ష్మీనరసమ్మ. తేది 6-10-43.

మద్రాసు సిటి సివిల్ కోర్టు

ఒ. ఎస్. 494/21 ఇ. ఎ. 2045/43.

వెంకటరామానుజంచెట్టి. ఎదిరి ఎం. వై. దొరస్వామిగ్రామని ఇంకా ఇతరులు.

కనకమ్మాళ్—పిటీషనరు. ఎదిరి లక్ష్మీకాంతమ్మాళ్ తదితరులు—రెస్పాండెంట్లు.

లక్ష్మీకాంతమ్మాళ్‌కు తెలియజేయునదేమనగా, కోర్టులో తనకువున్న ¼ వాటా వంతు మొత్తములోనుంచి డబ్బు చెల్లించవలసినదిగా, పిటీషనరు పెట్టుకొన్న దరఖాస్తు విచారణకు ది 15-10-43 ఉదయం 10-45 గంటలకు పిన్సిపల్ జడ్జిగారిసమక్షమున విచారణకు వాయిదా వేయబడినది.

కె. ఎం. వెంకటవరదన్,
పిటీషనర్ తరపు అడ్వొకేటు.

నరసాపురం డి॥ మునసబు కోర్టులో

O. S No. 151 of 1943

వాది:—కప్పగంతుల పార్వతీశం.

ప్రతివాది:—జబ్బితుల్ యాకరావ్, శ్రీదువ్వూరి సూర్యనారాయణమూర్తి, బాపియన్ బాపిందు జమీందారుగారు, సా॥ గంగలకుర్రు, అమలాపురం తాలూకా.

నాక్లయింటు అగు కప్పగంతుల పార్వతీశం ప్రోత్సాహంనుబట్టి ప్రతివాది పయిన నరసాపురం డి॥ మునసబు కోర్టులో సదరు సంబంధాన దావాచేయగా ప్రతివాదికి Substituted Service ద్వారా నోటీసు చేయుటకు ది 5-11-43 కి వాయిదాపడినది గనుక అందువిషయమై ఆక్షేపణలు వున్నయడల వాయిదారోజు వుదయం 10 గంటలకు కోర్టువారి యెదుట వకీలుద్వారాగాని, ఖుద్దునగాని, హాజరై తెలుపుకొనెడి. లేనియెడల ప్రతివాది పరోక్షమున దావా తరువాయిచర్య జరుపబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

నరసాపురం 6-10-43 | చావలి సోమయాజులు, వాదితరపు అడ్వొకేటు.

"లివరైట్"
పిల్లల కడుపులో బిల్లన్నాడు

కరువులో బట్టలు ఉచితం

మా చారీ లక్కీక్లాత్ ప్యాకెట్లు అమ్ముటవల్ల నెలకు కనీసం రు. 100/- జీతముగాను, కుటుంబవస్త్రములు ఉచితముగాను సంపాదించవచ్చును. రు. 6/- లకు ప్యాకెట్టు, నిబంధనలు వగైరాలు పంపబడును. 3 మాసములకు ఆర్డరులేనిచో నిబంధనల ప్రకారం సొమ్ము వాపసు చేయబడును.

ఓ. యస్. చారి,
మేనేజరు.
శేషరంజనిగుడ్ లక్ ఎంపోరియం,
లెనాలిపోర్టు, గుంటూరుజిల్లా.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటురోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్నిముఖ్యచోట్లను బొంబాయిలోను బ్రాంచీ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. 2,00,00,000

యిష్యూచేయబడి చందాచేయబడినమూలధనము రు. 60,00,000

చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336

రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800

ముత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/-లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% దొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

సవామేహం, మేహ పొడలకు



సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో ప్రజ్ఞాయుతం.

20 తు॥ డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదపరిషత్తు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

వేదీలు **వస్తుగుణప్రకాశిక** వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతమునుననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుకొనడల చార్జీలు మీదే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

కేశసౌందర్యము

ప్రాతఁగేయూరులలో వర్ణింపబడిన రాజపుత్రస్త్రీలకేశము, మైసూరు హోయిసలా రాజుల అంతఃపురవాసినులైన లతాంగులకేశము, కొచ్చిన్‌లోని త్రిపుణితుర రాజభవనపు గోడలను శాశ్వతముగా అలంకరించిన మనోహారిణి కేశము, ప్రాచీన భారతనారీమణులు కేశసౌందర్యములో ప్రఖ్యాతి కెక్కినవారు. వారికి కేశమర్మము తెలిసియుండెను.

అలాగే నేడున్నూ, అందమైన కేశపాశము సౌందర్యమునకు సహజాలంకారము.